క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఎంచుకోవాలి


మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్‌గౌడ్

గోదావరిఖనిటౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్‌గౌడ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గోదావరిఖనిలో యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీడి కనకయ్య, డ్రగ్స్ కమిటీ మెంబర్ రేణికుంట్ల శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే షీటీం

జూలపల్లి: మహిళలు, విద్యార్థినుల భద్రత కోసమే షీటీం పనిచేస్తుందని మెంటర్ స్నేహలత అన్నారు. మండలంలోని పెద్దాపూర్ ఆదర్శ విద్యాలయంలో షీటీం ఇన్‌చార్జి మల్లన్న ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. షీటీమ్ సభ్యుడు సురేశ్, విద్యాలయ ప్రిన్సిపాల్ ఎండీ షాదుల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్యశిబిరం

కోల్‌సిటీ: గోదావరిఖని బస్టాండ్ ఎదుట ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలకు గురువారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి ఆస్పత్రి డాక్టర్ శ్రీనివాస్ బీపీ, షుగర్, ఈసీజీ తదితర వైద్య పరీక్షలు చేశారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ కల్వల శిరీష, సంజీవ్, మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హరీశ్, యూనస్ పాల్గొన్నారు.

టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు


గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ పాండవుల గుట్టనుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను గురువారం రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. మైనింగ్ అధికారులకు సమాచారం అందించినా స్పందించడంలేదని వాపోయారు. ఆర్‌అండ్‌బీ రోడ్ల నిర్మాణం కోసం తమ కాంట్రాక్టర్ ఆదేశాలతో మట్టిని తరలిస్తున్నామని సూపర్‌వైజర్ పేర్కొన్నారు. ఎస్సై వెంకటేశ్ ఘటన స్థలానికి చేరుకొని రోడ్డు నిర్మాణానికి మట్టిని తీసుకుపోతున్నారని అడ్డుకునే అధికారం ఎవరికి లేదని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

మస్టర్ల నిర్వహణలో లోపాలు ఉండొద్దు


ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

కాల్వశ్రీరాంపూర్: ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టర్ల నిర్వహణలో లోపాలు లేకుండా సరి చూసుకోవాలని డీఆర్డీవో ఎం.కాళిందిని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో 2023–24వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై గురువారం 14విడత సోషల్ ఆడిట్‌లో భాగంగా ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలో రూ.3.68కోట్లు విలువచేసే పనులు చేపట్టి పూర్తి చేశారని వివిధ మస్టర్లలో తప్పులు దొర్లాయి. దీంతో ఆయా గ్రామ పంచాయితీల నుంచి రూ.5,676 రికవరీకి ఆదేశించామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పొరపాట్లు లేకుండా సరిచేసుకొని నైపుణ్యం పెంచుకోవాలన్నారు. అసిస్టెంట్ డీఆర్‌డీవో సత్యనారాయణ, జిల్లా విజిలెన్స్ అధికారి కొమురయ్య, జిల్లా అంబుడ్స్‌మెన్ శరత్‌కుమార్, మండల స్పెషలాఫీసర్ శ్రీమాల, ఎంపీడీవో రామ్మోహనా చారి, ఎంపీవో కిరణ్, పీఆర్‌ఏఈ జగదీశ్, ఎస్సార్పీ దేవేందర్, ఎస్టీఎం వేణు, ఏపీవో మంజుల, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, మమత, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కార్మికులకు బకాయి వేతనాలివ్వాలి
పెద్దపల్లిరూరల్: జిల్లాలోని పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాజా డిమాండ్ చేశారు. గురువారం డీపీవో ఆఫీసులో వినతిపత్రం అందించారు.


సెంటినరికాలనీలో వేలాడుతున్న తీగలు


ఆదివారంపేటలో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్

వైరు.. సరిచేయండి సారూ

- ప్రమాదకరంగా విద్యుత్ తీగలు.. కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు
- భయాందోళనలో ప్రజలు
- దృష్టిసారించని అధికారులు


కల్వచర్లలో ఇంటి పక్కనే విద్యుత్ తీగలు

రామగిరి: మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు విద్యుత్ తీగలను చూసి భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్ల మీదుగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాల్సిన విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం అని తెలిసినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

పట్టించుకోని అధికారులు
మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరికాలనీలో ఇంటి మీది నుంచే వైర్లు వెళ్తున్నాయని అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసినట్లు స్థానికులు తెలిపారు. ప్రభుత్వం నుంచి వైర్లు సరిచేసే టెండర్ లేదని దాటవేస్తున్నారని తెలిపారు. కల్వచర్ల గ్రామంలోని కౌండిన్య నగర్, ప్రగతి పాఠశాల ఆవరణలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నాయని అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాకాలంలో విద్యుత్ షాక్ కొట్టి ప్రమాదాల బారిన పడుతున్నారు. కల్వచర్ల శ్మశానవాటికలో చేతుకు అందే ఎత్తులో విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయి. శ్మశానవాటికలో పనులు నిర్వహిస్తుంటే భయంగా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. గాలులు వీచినప్పుడు రెండు వైర్లు ఒకదానికొకటి తగులుకొని షార్ట్ సర్క్యూట్ జరుగుతోందని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని ప్రజలు చెప్తున్నారు. ఆదివారంపేటలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయలేదు. అధికారులు స్పందించి విద్యుత్ వైర్లను సరిచేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


కల్వచర్లలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

ప్రమాదాలు జరగకుండా చూడాలి



గ్రామంలోని చాలా చోట్ల విద్యుత్ వైర్లు ఇళ్ల మీద వేలాడుతున్నాయి. ఇళ్లమీదుగా వెళ్తున్న విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉందని విద్యుత్‌శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. విద్యుత్ తీగలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.
– బండిపల్లి సాయి, కౌండిన్యనగర్, కల్వచర్ల

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడి


డ్రోన్ వాహనాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లిరూరల్: ఆధునిక సాంకేతిక పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకుని పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో డ్రోన్ వాహనాలను ప్రారంభించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా నాట్లు వేయడం, పురుగుమందు స్ప్రే చేయడం, ఎరువుల వినియోగం వంటి వాటికి డ్రోన్ సేవలు వినియోగించవచ్చన్నారు. డీఏవో ఆదిరెడ్డి, డ్రోన్ నిర్వాహకులు రమేశ్, సంపత్, మహేందర్, అఖిల్, రాజు ఉన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికే సదస్సులు


మాట్లాడుతున్న వేణుగోపాలచారి

రామగిరి: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే సదస్సులు ఏర్పాటు చేశామని సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ ఎన్‌వీ వేణుగోపాలచారి అన్నారు. గురువారం మండలంలోని రత్నాపూర్ రైతువేదికలో సదస్సు నిర్వహించారు. అధిక బిల్లులు, తదితర సమస్యలుంటే సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కల్వచర్ల గ్రామంలోని పలువురి ఇళ్ల పక్కన విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని స్తంభాలు తొలగించాలని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి కోరారు. బేగంపేటలో అదనపు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ కోరారు. సీజీఆర్‌ఎఫ్ సభ్యులు రమేశ్, చరణ్‌దాస్, ఎస్‌ఈ కె.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• రిటైర్డ్ ఉద్యోగుల ఈపీఎఫ్ పెన్షన్‌కు సహకరించాలి
జ్యోతినగర్: ఎన్టీపీసీ రిటైర్డ్ ఉద్యోగులు ఈపీఎఫ్ పెన్షన్ పొందడం కోసం ఎన్టీపీసీ యాజమాన్యం సహకరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల రాంకిషన్ కోరారు. ఎన్టీపీసీ రామగుండం–తెలంగాణ ప్రాజెక్టు సీజీఎంగా బాధ్యతలు చేపట్టిన చందన్‌కుమార్ సామంతను గురువారం సన్మానించారు. సీజీఎం సానుకూలంగా స్పందించి సమస్యలకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు ముత్యాలు, ప్రతినిధులు తిరుమల సురేందర్, దుర్గం నర్సయ్య, పోచయ్య, లాలయ్య, శ్రీపతిరావు, రాంనారాయణ, ఎడెల్లి వెంకటేశ్వర్లు, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

• ఉద్యోగులకు సన్మానం
మంథని: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంథని గురువారం డిపోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెరుగైన సేవలందించిన మెకానిక్ రమేశ్, శ్రామిక్ సంపత్‌ను సన్మానించారు. డిపో మేనేజర్ శ్రావణ్‌కుమార్ ఉద్యోగులకు భద్రత నియమాలు వివరించారు.

• వేతనాలు అందించి ఆదుకోవాలి
ఎలిగేడు: ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం వేతనాలు అందజేసి ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి నారాయణ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.

• మొబైల్ షాపుల్లో చోరీ
గోదావరిఖని: స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్‌లోని రెండు మొబైల్ షాపుల్లో గురువారం దొంగతనం జరిగింది. షాపు తాళం పగులగొట్టి లోనికి చొరబడిన దొంగలు సెల్‌ఫోన్లు ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన సెల్‌ఫోన్ల సొత్తు విలువ తెలియరాలేదు.

• ఇసుక కూలీ డబ్బుల కోసం గొడవ
ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి మానేరు ఇసుక దుబ్బ క్వారీలో గురువారం నిర్వాహకులు, కూలీల మధ్య గొడవ జరిగింది. మానేరు దుబ్బ ఇసుక అనుమతి ఉందని నిర్వాహకులు, ఏ అనుమతి ఉన్నా మిగతా క్వారీలు ఇచ్చిన మాదిరిగా లారీకి రూ.వెయ్యి ఇవ్వాలని కూలీలు ఆందోళనకు దిగారు. గొడవ ముదరడంతో ఎస్సై నరేశ్ సంఘటన స్థలం చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు.

• సింధూర కళాశాలలో స్వచ్ఛభారత్
జ్యోతినగర్: పరిసరాల పరిశుభ్రతే తమ ప్రధాన కర్తవ్యమని రాష్ట్రీయ స్వయం సేవక్ కార్యకర్తలు స్వచ్ఛ భారత్ చేపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఎన్టీపీసీ రామగుండం సింధూర కళాశాల మైదానంలో గురువారం ఉదయం పిచ్చి మొక్కలు తొలగించారు. హనుమాన్ శాఖ కార్యకర్తలు విక్రమాదిత్య, ఆశిష్ అగర్వాల్, చరణ్, శంకర్, రాజేందర్, పలువురు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

• శిథిలావస్థకు చేరిన గదుల పరిశీలన
సుల్తానాబాద్: సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గదులు నిర్మించనున్నట్లు ఈఈ అనిత తెలిపారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరిన గదులను గురువారం ఆమె పరిశీలించారు. సంక్రాంతి తర్వాత గదులను కూల్చివేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు ఉన్నారు.

• పంటపొలాలకు దారి కల్పించాలి
మంథని: పంట పొలాలకు దారి కల్పించాలని ప్రజా సంఘాల నాయకులు గురువారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. మండలంలోని బిట్టుపల్లి శివారులోని భూ నిర్వాసితులకు కేటాయించిన భూమి మినహా మిగిలిన ఖాళీ స్థలానికి కంచె ఏర్పాటు చేయడంతో కింద ఉన్న పంట పొలాలకు దారి లేకుండా పోయిందని, సింగరేణి సంస్థ రైతులకు దారి కల్పించాలని కోరారు.

• బీజేపీ మండలాధ్యక్షుల నియామకం
పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల్లో అర్హత సాధించిన బీజేపీ మండలాధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యుల పేర్లను ఖరారు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి భూమన్న పేర్కొన్నారు.
పెద్దపల్లి నియోజకవర్గంలో..
పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లిరూరల్ బీజేపీ మండలాధ్యక్షుడిగా వేల్పుల రమేశ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా పెంజాల రాకేశ్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడిగా కూకట్ల నాగరాజు, రూరల్ అధ్యక్షుడిగా కందుల శ్రీనివాస్, కాల్వశ్రీరాంపూర్ అధ్యక్షుడిగా చిలువేరు సంపత్, ఓదెల అధ్యక్షుడిగా కారెంగుల శ్రీనివాస్, జూలపల్లి అధ్యక్షుడిగా కొప్పుల మహేశ్‌ను నియమించినట్లు వివరించారు. అలాగే జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మేకల శ్రీనివాస్, కావేటి రాజ్‌గోపాల్, మాటూరి లత, వేల్పుల రాజన్న పటేల్, ఉప్పుల కుమార్, చర్లపల్లి రాజుగౌడ్, చిలుక తిరుపతిని నియమించారు.
మంథని సెగ్మెంట్‌లో..
మంథని పట్టణ అధ్యక్షుడిగా సబ్బని సంతోష్, మండల అధ్యక్షుడిగా వీరబోయిన రాజేందర్, కమాన్‌పూర్ అధ్యక్షుడిగా కొయ్యడ సతీశ్, కాటారం అధ్యక్షుడిగా రంజిత్, మహాముత్తారం అధ్యక్షుడిగా పూర్ణచందర్‌ను నియమించారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బోగోజు శ్రీనివాస్, తోట మధుకర్, జంగపల్లి అజయ్, బొమ్మన భాస్కర్‌రెడ్డి, పిలమారి సంపత్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: గంగపుత్ర సంఘం ముద్రించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ గురువారం ఆవిష్కరించారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. అలాగే పద్మశాలీ సంఘం న్యూఇయర్ క్యాలెండర్‌ను కూడా ఆయన ఆవిష్కరించారు. సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో పూజలు
గోదావరిఖనిటౌన్: స్థానిక శ్రీ కోదండ రామాలయం, అయ్యప్ప ఆలయాల్లో గురువారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణ కుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన
రామగుండం: రామునిగుండాల కొండపై ఇటీవల స్వయంభూగా వెలిసిన శ్రీసీతారామంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ గురువారం పరిశీలించారు. కొండపై వెలిసిన ఆంజనేయస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.

ముగ్గుల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని యైటింక్లయిన్‌కాలనీ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరాజరాజేశ్వరి సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు ఆర్జీ–2 ఏరియా ఎస్‌వోటూ జీఎం రాముడు బహుమతులు అందజేశారు. దేవస్థాన ఆలయ అధికారులు, సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సతీశ్‌కుమార్, సదానందం, కోఆర్డినేటర్ పద్మ, భాగ్యలక్ష్మి, ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథచార్యులు పాల్గొన్నారు. శుక్రవారం ముక్కోటి, వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శన కోసం ఆలయంలో అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

నిబంధనలు పాటించాలి

పెద్దపల్లిరూరల్: వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ సూచించారు. పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు గురువారం ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎస్‌ఐ జాహెద్, ప్రిన్సిపాల్ రవీందర్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బొగ్గు పట్టివేత


బొగ్గు లోడ్ ట్రాక్టర్‌ను పట్టుకున్న సిబ్బంది

గోదావరిఖని: ఆర్జీ–2 ఏరియా నుంచి ఎల్కపల్లి గేట్ సమీపంలోని పోచమ్మగుడి వద్ద ట్రాక్టర్‌లో అక్రమంగా బొగ్గు తరలిస్తున్నారనే సమాచారం మేరకు గురువారం సెక్యూరిటీ సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. రైల్వే వ్యాగన్ నుంచి బొగ్గు అపహరించి నిల్వచేసి ట్రాక్టర్‌లో తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్‌మహ్మద్, జమేదార్ సంపత్, విజయ్‌కుమార్, ఎంటీఎఫ్ గార్డ్స్ రమేశ్, రత్నం, దేవదాసు, ఇంటెలిజెన్స్ గార్డు నీలం రవి అక్కడకు చేరుకుని బొగ్గులోడ్‌తో ఉన్న ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పట్టుకున్న బొగ్గు విలువ రూ.18వేలు ఉంటుందని పేర్కొన్నారు.

సింగరేణి వార్తలు

కోల్‌కార్ రోడ్డును ఆధునీకరించాలి


డైరెక్టర్(పా) వెంకటేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గోదావరిఖని: నిత్యం కార్మికులు ప్రయాణించే గోదావరిఖని–సెంటినరీకాలనీ కోల్‌కారిడార్ రోడ్డును ఆధునీకరించాలని డైరెక్టర్(పా)వెంకటేశ్వర్‌రెడ్డిని ఏఐటీయూసీ నాయకులు కోరారు. గురువారం సింగరేణి ఇల్లెందు క్లబ్‌కు వచ్చిన ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గోదావరిఖని నుంచి సెంటనరీకాలనీ కోల్ కారిడార్ రోడ్డు రిపేర్ చేయించాలని, యెటింక్లైన్‌కాలనీ డిస్పెన్సరీలో 24గంటల పాటు డాక్టర్లను ఏర్పాటు చేసి వైద్య సౌకర్యం మెరుగుపరచాలన్నారు. కార్మిక కుటుంబాలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ఓసీపీ–3లో మెరుగైన ఉత్పత్తి సాధించడానికి నూతన డోజర్లు, గ్రేడర్లు అందుబాటులోకి తీసుకరావాలన్నారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం జూనియర్ అసిస్టెంట్ ఖాళీలను వెంటనే భర్తీ చేయడానికి టెస్ట్ నిర్వహించి దానిలో ఫిజికల్ డిజబులిటీ వారికి కూడా రిజర్వేషన్ కల్పించాలన్నారు. దీనిపై డైరెక్టర్(పా) సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. నాయకులు జిగురు రవీందర్, అన్నారావు, శ్యాంసన్, రవికుమార్, మహేందర్, రాజసాగర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఎంప్లాయిస్ ఆర్జీ–1 నూతన కమిటీ ఎన్నిక


సన్మానిస్తున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ ఆర్జీ–1 ఏరియా నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. స్థానిక ఆర్సీవోఏ క్లబ్‌లో ఏరియా బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంత్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి ఊట్ల దేవాచారి, కోశాధికారి దేవులపల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడిగా మండ రమేశ్, పెరుమళ్ల శ్రీనివాస్, కోలా మల్లేశం, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దీటి చంద్రమౌళి, కత్తురోజు మోహన్, పెంచాల తిరుపతి, జాయింట్ సెక్రటరీలుగా ఇప్పలపల్లి సతీశ్, జి.మధుబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు నూనె శ్రీనివాస్, చందా తిరుపతి, చందా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా చీఫ్ అడ్వైజర్ చిలుక శ్రీనివాస్ హాజరయ్యారు.

మేడిపల్లి ఓసీపీ సందర్శన


మ్యాప్‌ను పరిశీలిస్తున్న చీఫ్ కన్జర్వేటర్ ప్రభాకర్

గోదావరిఖని: మేడిపల్లి ఓసీపీని గురువారం కాళేశ్వరం ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ బి.ప్రభాకర్ సందర్శించారు. సుమారు 650 హెక్టార్ల విస్తీర్ణంలో గల ఓసీపీ మ్యాప్‌ను పరిశీలించారు. వ్యూపాయింట్ ద్వారా క్వారీ ఓవర్‌బర్డెన్ డంపులపై పెంచిన అటవీ ఏరియాను పరిశీలించారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, ఎస్‌ఓటూ జీఎం గోపాల్‌సింగ్, ఎస్టేట్ డీజీఎం కుమారస్వామి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఫారెస్ట్ అధికారి కర్ణ, ఎస్టేట్ మేనేజర్ మల్లికార్జున్‌యాదవ్ తదితరులున్నారు.

లయన్స్ క్లబ్ సేవలు హర్షణీయం


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ కృష్ణ

ధర్మారం: లయన్స్‌క్లబ్ సేవలు హర్షణీమయని పెద్దపల్లి ఏసీపీ కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని నందిమేడారం రైతువేదికలో ధర్మారం లయన్స్ సక్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్‌శెట్టి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏసీపీ ప్రారంభించారు. శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారిలో 40 మందికి కంటి ఆపరేషన్ అవసరం నిమిత్తం కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి డివిజన్ వ్యాప్తంగా ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, రీజనల్ చైర్మన్ రాజేందర్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎస్సై లక్ష్మణ్, కామని శ్రీనివాస్, సామ ఎల్లారెడ్డి, మునీందర్, ముజాహిద్, కట్ట రమేశ్ పాల్గొన్నారు.

‘టాస్క్’ శిక్షణకు నేటి నుంచి రిజిస్ట్రేషన్లు

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టాస్క్ ద్వారా పలు కోర్సుల్లో శిక్షణ పొందేందుకు ఆసక్తి, అర్హతగల వారు ఈనెల 10 నుంచి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత పోటీ వాతావరణంలో ప్రతిభా నైపుణ్యం ఉన్న వారికే ఉద్యోగావకాశాలు దక్కే అవకాశాలుండడంతో విద్యావంతులైన నిరుద్యోగులకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు టాస్క్ సెంటర్ దోహదపడుతుందన్నారు. కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ఈనెల 20 నుంచి ప్రారంభించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడ శిక్షణ పొందినవారికి బహుళజాతి సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వీలుగా జాబ్‌మేళా నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి, అర్హత గలవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు టాస్క్ సెంటర్‌లో సంప్రదించాలన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి


తనిఖీ చేస్తున్న అధికారి సుధీర్‌కుమార్

సుల్తానాబాద్: రైతులకు అవసరం ఉన్న ఎరువులను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో అందుబాటులో ఉంచాలని ఇఫ్కో విజిలెన్స్ అధికారి (న్యూఢిల్లీ) సుధీర్‌కుమార్ అన్నారు. సుల్తానాబాద్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫెర్టిలైజర్, పెస్టిసీడ్స్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రకాల మందులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ, విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కార్యదర్శి సంతోష్‌కుమార్, పోతర్ల శ్యాంసుందర్, రాజు, కుమార్, నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. డీఎంవో ప్రవీణ్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ సహకారంతో రైతుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. తహసీల్దార్ ఎండీ వకీల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి కార్యదర్శి ప్రేమ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనవేన సదయ్య, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్లు నార్ల విజయ, శివరాత్రి కిషోర్, దాగేటి రామచంద్రం, కోమల మల్లమ్మ, ఎండీ రసూల్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.